## క్లుప్తంగా

### నిధుల కేటాయింపుపై హర్షం

**భానుపురి :** రాష్ట్రంలోని పందుల సహకార సంఘం సొసైటీలకు ప్రభుత్వం రూ.60 కోట్లను కేటాయించడం హర్షణీయమని తెలంగాణ ఎరుకల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నల్గొండ వీరన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎరుకల ప్రయోజనాలకు ప్రభుత్వాలు ఎలాంటి కృషి చేయలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ఎరుకల కోసం భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోనేటి నరసింహ, మొగిలి ఎల్లయ్య, కృష్ణ, ఎర్రయ్య, మొగిలి రాములు, వీరయ్య, దశరథ, సాయిలు పాల్గొన్నారు.

### కల్లుగీత సొసైటీ చైర్మన్ అభ్యర్థిగా శ్రీనివాస్ గౌడ్

**భానుపురి :** సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ అభ్యర్థిగా రాపర్తి వంశానికి చెందిన రాపర్తి శ్రీనివాస్ గౌడ్( చిట్టిలు) ను ఎంపిక చేసినట్లు రాపర్తి వంశస్తుల సమన్వయకర్త రాపర్తి కేశవ్ గౌడ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన రాపర్తి వంశస్తుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రాపర్తి వంశస్తుల సొంత ప్యానల్ ఏర్పాటు చేసుకొని ఎన్నికల బరిలో దిగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, రాపర్తి సత్తయ్య, రాపర్తి పాండయ్య, రాపర్తి వెంకటేశం, రాపర్తి ముత్తయ్య, రాపర్తి సోమయ్య, రాపర్తి రమేష్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### గురుకుల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

**తుంగతుర్తి :** తుంగతుర్తిలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించి మాట్లాడారు. పాఠశాలలో మెనూ సక్రమంగా పాటించకుండా కుళ్లిన కూరగాయలతో వంటలు చేయడం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాజుల మహేందర్, కత్తుల నరేష్, లక్ష్మణ్, నాగరాజు, సాయికృష్ణ, నవీన్, సందీప్, ప్రవీణ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

### దైవభక్తి కలిగి ఉండాలి

**మద్దిరాల :** ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని తెలంగాణ ఉద్యమకారిణి, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ అన్నారు. సోమవారం చిన్ననెమిల గ్రామ ఆవాసం గుట్టకాడితండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివుడు సురేష్ మహరాజ్ దేవాలయానికి రూ.1,00,116 విరాళం అందజేసి మాట్లాడారు. చౌళ్లతండాలో మృతిచెందిన బానోతు లచ్చిరాం నాయక్‌కు నివాళులర్పించారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన నెల్లుట్ల సోమయ్య ఇటీవల మృతి చెందడంతో అతడి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె వెంట ఫౌండేషన్ మండల అధ్యక్షుడు తన్నీరు మహేష్, తునికి బద్రీ, దువ్వ గిరి, నెల్లుట్ల రాజు, నవీన్, సుబ్బు, లింగనాయక్, క్రిష్ణ, ఆరాధ్యఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

### అందుబాటులో ఉండని పశువైద్యాధికారులు

**తిరుమలగిరి :** తిరుమలగిరి మున్సిపాలిటీలోని పశు వైద్యశాల అధికారులు అందుబాటులో ఉండడం లేదని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. సోమవారం ఆయన రైతులతో కలిసి పశువైద్యశాలకు వెళ్లగా కార్యాలయానికి తాళం వేసి ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కొద్ది రోజులుగా పశు వైద్యశాల అధికారులు ఎవరూ సరిగా రావడం లేదని తెలిపారు. ఈ విషయమై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పశువైద్యశాల అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సత్యనారాయణ, సోమేష్, రాములు ఉన్నారు.

### పథకాలపై కళాజాతా

**అర్వపల్లి :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హరిత హారం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో శనివారం కుంచమర్తిలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హరితహారంలో ఇంటింటికీ మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.

### గొర్రెలకు టీకాలు

**అర్వపల్లి :** గొర్రెలకు నీలినాలుక నిరోధక టీకాలను పెంపకందారులు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. మండల పరిధిలోని రామన్నగూడెంలో సోమవారం 530 గొర్రెలకు నీలినాలుక నిరోధక టీకాలు వేశారు. ఉచితంగా వేసే ఈ టీకాలను పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జె వినయ్‌యాదవ్, వ్యాక్సినేటర్ యాకయ్య, వజ్జె మల్లయ్య, సాయియాదవ్, పెంపకందారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

- పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో ప్రజలు

**చివ్వెంల :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయకుండా వదిలి వేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్ల పక్కనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మున్యానాయక్ తండాలో కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



వాల్యతండాలో ఇళ్ల మధ్యన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు

**జనావాసాల్లోనే అధికం..**

పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పాఠశాలలు, అంగన్‌వాడీ స్కూళ్లు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఇష్టారీతిగా ఏర్పాటు చేశారు. దీంతో వీటి పక్క నుంచే రాకపోకలు చేయాలంటే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలో వాల్యతండాలోని ప్రభుత్వ పాఠశాల వద్ద పిల్లలకు అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. మున్యానాయక్ తండాలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ, పశువులు ఉన్న ప్రాంతంలోనే కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. దీంతో చిన్న పిల్లలతోపాటు పశువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..**

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె నిర్మాణంపై సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని ప్రజలు అంటున్నారు. సమస్యను విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**కంచె ఏర్పాటు చేయాలి**

చాలా గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేకుండా ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలి.



– భానోతు మంగులాల్ నాయక్, మున్యానాయక్‌తండా

**నిధులు మంజూరుకాగానే పనులు**

గ్రామాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ నిధులు మంజూరు కాగానే కంచెలు ఏర్పాటు చేస్తాం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరుగకుండా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ వలయాలు నిర్మిస్తాం.

– ఎ.మల్లయ్య, విద్యుత్ ఏఈ, చివ్వెంల

# పలు గ్రామాల్లో భారీ వర్షం

**తిరుమలగిరి :** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒకేసారి వాతావరణం చల్లబడి వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్ల మీదనే నీళ్లు నిలిచాయి.

**ఆత్మకూర్(ఎస్) :** ఆత్మకూరు మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా మబ్బులు పట్టి 4గంటల సమయంలోనే చిమ్మచీకట్లు అలుముకున్నాయి. అనంతరం ఒక్కసారిగా భారీ వర్షం పడింది. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాల్లోని చెరువుల్లోకి వరద నీరు ఉధృతంగా చేరుతుంది. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలో 31.5 వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.



తిరుమలగిరిలో భారీగా నిలిచిన నీళ్లు

**మద్దిరాల :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో చెరువులు, కుంటలు నిండి జలకళను సంతరించుకున్నాయి. నాలుగు రోజులుగా వర్షాలు వస్తుండడంతో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటికి వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చివ్వెంల :** మండల కేంద్రంలో టవర్ లైన్ల మరమ్మతులు చేపడుతుండడంతో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ అధికారి ఎ.మల్లయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. చివ్వెంల, బీబీగూడెం గ్రామాల్లో వ్యవసాయ మోటార్లకు, ఎర్ర సూర్యతండా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు.

# జీపీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

**తిరుమలగిరి :** తమ డిమాండ్లు నెరవేర్చాలని, ప్రతి నెలా కనీస వేతనం రూ.19,500 చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులు తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె సోమవారం 19వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో దూపటి బక్కయ్య, రాజు, నాగయ్య, వెంకన్న, అనిల్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు

**గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన**

**అర్వపల్లి :** తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 19వ రోజుకు చేరింది. సమ్మెలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగ భద్రత కల్పించాలి**

**పెన్‌పహాడ్ :** గ్రామ పంచాయతీ పరిధిలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీనివాస్ కోరారు. సోమవారం పెన్‌పహాడ్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు రణపంగ వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, మట్టయ్య, ఎల్లమ్మ, వెంకటమ్మ, సత్తెమ్మ, దూదియా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**19వ రోజుకు చేరిన సమ్మె**

**ఆత్మకూర్ (ఎస్) :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 19వ రోజుకు చేరింది. సమ్మెలో సంఘం నాయకుడు బండారు సైదులు, ప్రసాద్, తన్నీరు వెంకన్న, మల్లేష్, శ్రీను, పక్రుద్దీన్, పీటర్, షఫీ, అంజయ్య, నాగయ్య, బుచ్చమ్మ, సంధ్య, యాదమ్మ, వెంకటమ్మ, సంతోష, వీరయ్య, వెంకటయ్య, మల్సూర్, పవన్, నాగమ్మ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపడుతున్న సమ్మె సోమవారం 19వ రోజు కొనసాగింది. సమ్మెలో సాగర్, రాంబాబు, ఉప్పలయ్య, క్రిష్ణ మోహన్, ఈదయ్య, గోపాల్, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్‌లో కొనసాగుతున్న సమ్మె..**

**నూతనకల్ :** గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికుల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య కోరారు. మండల పరిషత్‌కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.



అర్వపల్లి : సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



పెన్‌పహాడ్ : మోకాళ్లపై నిలబడి నిరసన..

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**తిరుమలగిరి :** వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మనెంట్ చేస్తూ జీఓ విడుదల చేయడంతో తిరుమలగిరి మండల వీఆర్‌ఏలు స్థానిక తెలంగాణ చౌరస్తాలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, నాగమల్లేష్, క్రాంతి, ప్రశాంత్, నాగయ్య, ఆగేష్, దేవయ్య పాల్గొన్నారు.

**నూతనకల్ :** గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ వర్తించే విధంగా జీఓ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సోమవారం వీఆర్‌ఏలు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల మండల అధ్యక్షుడు ఎండీ జహంగీర్, గోరుగంటి మధుసూదన్‌రావు, బాణాల భిక్షంరెడ్డి, పిట్టల సుధాకర్, రాజేశ్వర్‌రావు, సైదులు, సిద్ధప్ప, లక్ష్మీబాయి, మల్లేశ్వరి, రమ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

**ఆత్మకూర్ (ఎస్) :** రాష్ట్రవ్యాప్తంగా 23వేల మంది వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేస్తూ జీఓ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ వీఆర్‌ఏల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కాసాని వెంకన్న, పల్లెల సైదులు, మండల అధ్యక్షుడు గాదరి ముత్తయ్య, ఉపాధ్యక్షుడు వరద నాగయ్య, కోశాధికారి పాపయ్య, సీహెచ్ కవిత, సురేఖ, మహేష్, వీరయ్య, మల్లయ్య, శంకర్, సలీం, శీను తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట రూరల్:** వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేసి వారి జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల సునీల్ గవాస్కర్ అన్నారు. వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయడాన్ని హర్షిస్తూ సోమవారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా జేఏసీ నాయకులు మామిడి సైదులు, తండు నగేష్, చౌగాని శ్రీనివాస్, మారం సంతోష్‌రెడ్డి, నాయని జీవన్, దాసరి శ్రీను, చిలక నాగరాజు, శివరాత్రి రాజ్యలక్ష్మి, చైతన్య, రూపాదేవి, లక్ష్మమ్మ, సైదమ్మ, సునిత, ఎలేందర్, కృష్ణ, అజారుద్దీన్, జానయ్య పాల్గొన్నారు.



నూతనకల్ : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



ఆత్మకూరులో పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

# మృతులకు పలువురి నివాళి



చౌళ్లతండాలో లచ్చిరాం మృతదేహానికి నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జున రెడ్డి

**మద్దిరాల :** లచ్చిరాం మృతి పార్టీకి తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. చౌళ్లతండాకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు లచ్చిరాం(85) సోమవారం మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, భాస్కర్ ఉన్నారు.

**స్వాతంత్ర్య సమరయోధురాలు మృతికి..**

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు తమ్మరబోయిన పుల్లమ్మ మృతదేహానికి సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీఫుద్దీన్, ఉప సర్పంచ్ పేర్ల లింగయ్య, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, గద్దల నాగరాజు, ఖమ్మంపాటి నాగరాజు, లింగారావు, మండలి పిచ్చయ్య, నారాయణ శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**అర్వపల్లి :** కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వేముల గణేష్ తల్లి, సీనియర్ నాయకురాలు వేముల భద్రమ్మ సోమవారం మృతి చెందారు. దీంతో ఆమె మృతదేహానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, అర్వపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో లింగమూర్తి, ఉయ్యాల రాము, ఎల్లంరాజు, నిద్ర సంతు, సుందర్, జీడి మహేష్ ఉన్నారు.

**కొమిరె అల్లయ్యకు నివాళి**

**నాగారం :** ఫణిగిరికి చెందిన కొమిరె అల్లయ్య ఇటీవల తనపై జరిగిన దాడిలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని సోమవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య సందర్శించారు. మృతదేహంపై నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, శేఖర్‌రెడ్డి, జంపాల రాజు, తీగుళ్ల యాదగిరి, లాజర్, మహేందర్, నాతి మహేష్, అంజయ్య, శ్రావణ్, పద్మయ్య, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

**డి.కొత్తపల్లి సర్పంచ్‌కు పితృవియోగం**

డి.కొత్తపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డి తండ్రి యారాల రవీందర్‌రెడ్డి సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా పలువురు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, ఈదల కిరణ్, కూరం వెంకన్న పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తే బలహీన వర్గాలకు న్యాయం

**అర్వపల్లి :** రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాలకు తగు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రింగు దయాకరస్‌మౌర్య అన్నారు. సోమవారం అర్వపల్లిలో జరిగిన బీఎస్పీ నియోజకవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు మరిచిందని, పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ సారి తుంగతుర్తి గడ్డపై బీఎస్పీ జెండా ఎగిరి తీరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.కిరణ్, జిల్లా అధ్యక్షుడు బి.మల్లేష్‌యాదవ్, దాసరి శ్రీనివాస్, మల్లెపాక వెంకటేష్, కె.శోభాబాయ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ దందోలు తిరుపతి, నవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్, నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు మల్లెపాక కృష్ణ, వి.లక్ష్మణ్, కె.నవీన్, నాగేశ్వర్, నరేందర్, శతకోటి కోటేశ్వర్లు, జీడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో సమావేశమైన బీఎస్పీ నాయకులు

### మృతికి కారకులను శిక్షించాలి

**నాగారం :** ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరె అల్లయ్యపై దాడి చేసి, ఆయన మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఫణిగిరి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రోజు రోజుకూ దళితులపై దాడులు పెరుగుతున్నాయని, బీఆర్‌ఎస్ నాయకులు హత్యా రాజకీయాలు మానుకోవాలన్నారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు బీవీఎఫ్ మండల అధ్యక్షుడు బోడ బాలు, మహేష్ ఉన్నారు.

# బదరీ నారాయణ స్వామి తిరునక్షత్ర వేడుకలు



ఆలయంలో తులసీపూజ నిర్వహిస్తున్న అర్చకులు

**భానుపురి :** పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం బదరీ నారాయణస్వామి తిరునక్షత్రం (పుట్టినరోజు) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి లక్ష తులసి పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం భక్తులకు తదియారాధన అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లని చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, అర్చకులు శ్రీహరి ఆచార్యులు, సంకర్షణాచార్యులు, హరిచరణ్ ఆచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు, కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి, వికాస తరంగిణి, ఆండాళ్ గోష్టి భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.

**నేడు సుదర్శన హోమం..**

మంగళవారం శ్రీసుదర్శన జయంతిని పురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుదర్శన యాగాన్ని, మహాపూర్ణాహుతిని నిర్వహిస్తున్నట్లు వేణుగోపాలాచార్యులు తెలిపారు.

### విద్యార్థులకు వైద్యపరీక్షలు




వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

**నూతనకల్ :** మండల పరిధిలోని ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే టీమ్ వైద్యురాలు స్పందన ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు జరిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లు ఉపేందర్‌రెడ్డి, ఏఎన్‌ఎం నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్సీ ఆవరణలో నీళ్ల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

**అర్వపల్లి :** చినుకు పడితే జలమయమే.. శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీ స్పందించింది. అర్వపల్లిలోని ఎమ్మార్సీ ఆవరణ సమస్యలకు నిలయంగా మారడంపై ఆదివారం కథనం వేయగా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆవరణలోని వర్షపు నీరు బయటకు వెళ్లేలా తాత్కాలికంగా తవ్వించారు. సముదాయం గేటు ఎదుట ప్రమాదకరంగా ఉన్న మోడువారిన వృక్షాన్ని ఎస్‌ఎంసీ చైర్మన్ కట్టెల మల్లయ్య తొలగించి వేయించారు. పాఠశాలలో మన ఊరు–మనబడి పనులు జరుగుతున్నందున అవి పూర్తి కాగానే ఆవరణను శుభ్రం చేయించి మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించనున్నట్లు చెప్పారు. సముదాయం ఎదుట నేమ్ బోర్డులను కూడా ఏర్పాటు చేయిస్తామని ఎంఈఓ బాలునాయక్, చైర్మన్ మల్లయ్య తెలిపారు.



నీటిని తొలగించాక ఎమ్మార్సీ ఆవరణ

### అప్రమత్తంగా ఉండాలి

**అర్వపల్లి :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా షీ టీం ఏఎస్‌ఐ పాండునాయక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసాచారి కోరారు. సోమవారం అర్వపల్లిలోని కేజీబీవీలో షీ టీమ్స్, మహిళల భద్రత, 100 డయల్, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ల వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

### ఉపాధి హామీ పనుల తనిఖీ

**మద్దిరాల :** డిసెంబర్ 2020 నుంచి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులను సోమవారం తనిఖీ బృందం సభ్యులు పరిశీలించారు. మండల కేంద్రంతో చిన్ననెమిల, మామిళ్లమడవ, ముకుందాపురం, రెడ్డిగూడెం, గుమ్మడవెల్లి, గోరెంట్ల, కుక్కడం గ్రామాల్లో తనిఖీ నిర్వహించారు.

### దరఖాస్తులు చేసుకోవాలి

**నాగారం :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకానికి రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీఓ రవి కోరారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2023–24 సంవత్సరానికి రైతుల నుంచి పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 31లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**భానుపురి :** కేటీఆర్ జన్మదిన వేడుకలను సూర్యాపేట అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సంఘం అధ్యక్షురాలు నాగలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ తంతేనపల్లి సుజాత, జిల్లా ఉపాధ్యక్షురాలు సోమగాని రమణ పాల్గొన్నారు.

**అర్వపల్లి :** మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా అర్వపల్లిలో సోమవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్‌లు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, బైరబోయిన రామలింగయ్య, బొడ్డు రామలింగయ్య, మార్కెట్ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, కొప్పుల సోమిరెడ్డి పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** కేటీఆర్ జన్మదిన వేడుకలను పెన్‌పహాడ్ మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, వావిళ్ల రమేష్‌గౌడ్, కొండమీది గోవిందరావు, ఆవుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మద్దిరాల :** కేటీఆర్ జన్మదిన వేడుకలను మద్దిరాల మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, సూరినేని నర్సింహారావు, దుగ్యాల రవీందర్‌రావు పాల్గొన్నారు.

**నూతనకల్ :** కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నూతనకల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న పాల్గొన్నారు.



భానుపురి: కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

**తిరుమలగిరి :** కేటీఆర్ జన్మదిన వేడుకలను తిరుమలగిరిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, దూపటి రవీందర్ పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం పాల్గొన్నారు.

**నాగారం :** కేటీఆర్ జన్మదిన వేడుకలను నాగారం మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, దోమల బాలమల్లు, గుంటకండ్ల ముకుందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.